ఈ నెల 30 నుంచి క్రీడా పోటీలు : ఎంఈఓ

నేరేడుచర్ల : సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ చత్రూనాయక్

నేరేడుచర్ల, ఆగస్టు 23 : ఈనెల 30 నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి బాల, బాలికల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ చత్రూనాయక్ తెలిపారు. ఎంఆర్సీ భవన్‌లో శుక్రవారం క్రీడల నిర్వహణపై నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంలు, పీఈటీలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 30న బాలికలకు, 31న బాలురకు రామాపురంలోని బీసీ గురుకుల పాఠశాలలో క్రీడలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో హెచ్ఎంలు బట్టు మధు, ఇంజమూరి కాటయ్య, కొండా లింగయ్య, యాదగిరి, ఏసుపాదం, పీఈటీలు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల హెచ్ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ చత్రూనాయక్ మాట్లాడుతూ మఠంపల్లి మండలంలోని మాంట్‌ఫోర్ట్ స్కూల్‌లో ఈనెల 29న బాలురకు, టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్(జేసీ) గురుకుల పాఠశాలలో 30వ తేదీన బాలికలకు క్రీడలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో మండల నోడల్ అధికారి కే.వెంకటాచారి, హెచ్ఎంలు శేషి రెడ్డి, వెంటేశ్వర్‌రావు, పీఈటీలు తదితరులున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు : అలంకరణలో వనదుర్గ అమ్మవారు

బొడ్రాయిబజార్ : గాజులతో చేసిన అలంకరణలో వాసవీ కన్యకా పరమేశ్వరిమాత

మేళ్లచెర్వు, ఆగస్టు 23 : శ్రావణ మాసం మూడో శుక్రవారం సందర్భంగా మండల కేంద్రంలోని వనదుర్గ అమ్మవారితో పాటు శివాలయంలోని కనకదుర్గ అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజల తరువాత ప్రత్యేకాలంకరణ చేశారు. కార్యక్రమాల్లో అర్చకులు కొంకపాక ధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని విజయదుర్గ ఆలయంలో అమ్మవారికి అభిషేకం, అలంకరణ చేశారు. అర్చకుడు శ్రీ నివాసాచార్యులు పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో ప్రధానార్చకుడు అన్నావజ్ఝల కృష్ణమూర్తి లక్ష్మీ గణపతి, నగేశ్వరుడు, వాసవీమాతకు పంచామృత అభిషేకం నిర్వహించి భక్తులు సమర్పించిన గాజులతో అలంకరించారు. జిల్లా కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పబ్బతి వెంకన్న ఆయన తండ్రి మట్టయ్య జ్ఞాపకార్థం ఆలయ అభివృద్ధికి రూ.20లక్షలు విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో శింగిరికొండ సురేందర్, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, రామయ్య ఉన్నారు.

ఓటు నమోదును పకడ్బందీగా నిర్వహించాలి : ఆర్డీఓ

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్‌నగర్, ఆగస్టు 23 : ఓటు నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా బీఎల్ఓలు జాగ్రత్తలు పాటించాలని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని టౌన్‌హాల్‌లో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అసెంబ్లీ నియోజకవర్గ బీఎల్ఓలకు శుక్రవారం ఓటు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్టేట్ లెవల్ మాస్టర్ ట్రైనర్ రమేశ్ బీఎల్ఓల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్లు మంగ, జ్యోతి, కవిత, సైదులు, నాగేందర్, కమలాకర్, మున్సిపల్ ఆర్వీలు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి : పాండు

కోదాడ రూరల్ : ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన చేపడుతున్న రైతు సంఘం నాయకులు

హుజూర్‌నగర్, ఆగస్టు 23 : రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని రైతు సంఘ రాష్ట్ర నాయకులు నాగారపు పాండు, పల్లె వెంకట్ రెడ్డి అన్నారు. స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి ఇన్‌చార్జి తాసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పాండునాయక్, వెంకటనారాయణ, వెంకట్‌రెడ్డి, వీరమల్లు, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన

కోదాడ రూరల్ : షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని పట్టణ ఆర్డీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు హాజరై మాట్లాడారు. అనంతరం ఇన్‌చార్జి డీఏఓ అనిల్‌బాబుకు వినతి పత్రం అందించారు. ధర్నాలో జె. బసవయ్య, వెంకట్‌రెడ్డి, సైదా, వీరాంజనేయులు, భీమయ్య, రాములు, శ్రీనివాస్, సూర్య నారాయణ, నరసింహారావు, రాంబాబు, రహీం పాల్గొన్నారు.

పశువుల పెంపకంతో లాభాలు : సురేశ్

చివ్వెంల : మాట్లాడుతున్న అదనపు డీఆర్‌డీఓ సురేశ్

చివ్వెంల, ఆగస్టు 23 : పాడి పశువుల పెంపకం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని అదనపు డీఆర్‌డీఓ సురేశ్ అన్నారు. మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంపై శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి సంతోశ్, రాజశేఖర్‌రావు, డీపీఎం గోవింద్, డీపీఎం రత్తయ్య, ఆంజనేయులు, ఏపీఎం రాంబాబు, సతీశ్, ఉపేందర్, వెంకన్న, రమణ, శారద పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని మహిళా సంఘాల సభ్యులకు పాడి గేదెలు, నాటు కోళ్ల పెంపకంపై మండలంలోని దిర్శించర్ల గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్మలచెరువు పశువైద్యాధికారి సురేశ్ మాట్లాడుతూ మేలు జాతి గేదెల ద్వారా అధిక పాల ఉత్పత్తి పొందవచ్చునన్నారు. నాటు కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని సూచించారు. సమావేశంలో డీఆర్డీఏ ఏపీఎం నాగేందర్, సీపీలు జైతురాం, ఎల్లయ్య, సైదులు, పార్వతి, సభ్యులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

ఆర్ఓఆర్ చట్టంపై సలహాలివ్వాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, పక్కన ఏసీ లత

సూర్యాపేట, ఆగస్టు 23 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్ ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు, సూచనలు అందజేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, పాత్రికేయులు, నిపుణులతో శుక్రవారం వర్క్ షాప్ నిర్వహించారు. నూతన రెవన్యూ చట్టం – 2024 బిల్లు అంశాలు, తీసుకురావడంలో ప్రభుత్వ ఉద్దేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతుల భూ రికార్డులు పకడ్బందీగా ఉండాలనే ఉద్దేశంతో ముసాయిదా బిల్లులపై మేధావులు, విద్యావేత్తలు, రెవెన్యూ, రిటైర్డ్ అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులు, రైతులు సూచనలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓలు వేణుమాధవ్, సూర్య నారాయణ, శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు సోమేశ్ పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌ను ఏఎస్పీ పరిశీలన

పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

తిరుమలగిరి (తుంగతుర్తి), ఆగస్టు 23 : తుంగతుర్తి మండలంలో పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనులను శుక్రవారం ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ రవి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తున్న సీఐ శ్రీనునాయక్, ఎస్ఐ ఏడుకొండల్‌ను అభినందించారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

• మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల

మొక్క నాటుతున్న చైర్‌పర్సన్ సామినేని ప్రమీల

కోదాడ రూరల్, ఆగస్టు 23 : నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ యంగ్ ఎర్త్ లీడర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్, సీజీఆర్ సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, ఎల్ దేవరాజు, శంకరయ్య, హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ర్యాలీ

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 23 : పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, నాయకులు మమత, సంధ్య, నవ్య, శైలజ, వనజ, శివ, సందీప్, మహేశ్, నవీన్ పాల్గొన్నారు.

వధువుకు మంగళ సూత్రం వితరణ

యువతికి పూస్తె, మెట్టెలు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 23 : జిల్లా కేంద్రానికి చెందిన అక్కినపల్లి అచ్చయ్య ఆదిలక్ష్మి కుమార్తె భవానికి వివాహం నిశ్చయమైంది. భవాని పేద కుటుంబానికి చెందినదని తెలుసుకున్న సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్‌గుప్తా.. ట్రస్టు సభ్యుడు బొమ్మిడి మహేశ్–అనిత దంపతుల సహకారంతో మంగళ సూత్రం, మెట్టెలను శుక్రవారం అందించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 60మంది వధువులకు పూస్తెలు, మెట్టెలు, నూతన వస్త్రాలు అందించినట్లు దయాకర్‌గుప్తా తెలిపారు. శివకుమార్, కవిత, విజయలక్ష్మి, పద్మావతి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : సీహెచ్ఓ

నూతనకల్ : అవగహన కల్పిస్తున్న సీహెచ్ఓ చరణ్‌నాయక్

నూతనకల్/అర్వపల్లి ఆగస్టు 23 : సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీహెచ్ఓ చరణ్‌నాయక్ అన్నారు. నూతనకల్ మండల పరిధిలోని తాళ్ల సింగారం జడ్పీహెచ్ఎస్, అర్వపల్లి మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. తాళ్లసింగారంలో హెచ్ఎం సోమయ్య, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు ఉన్నారు.

రంగస్థల కళాకారుల ప్రదర్శన

హుజూర్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న రంగస్థల కళాకారులు

హుజూర్‌నగర్, ఆగస్టు 23 : పట్టణంలో ఈ నెల 24, 25, 26 తేదీల్లో సాయిబాబా కల్యాణ మండపంలో రంగస్థల కళాకారుల కళోత్సవం జరుగనుంది. ఆ సంఘం అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల కళాకారులు శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ప్రభాకర్‌రెడ్డి

నేరేడుచర్ల, ఆగస్టు 23 : ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడు రామస్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దిర్శంచర్ల ప్రాథమిక పాఠశాలలో క్లబ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ అందించిన నోటు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, క్లబ్ సెక్రటరీ సైదిరెడ్డి, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా స్థాయి పోటీలు

బొడ్రాయిబజార్, ఆగస్టు 23 : జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శుక్రవారం జిల్లాస్థాయి చెస్, క్యారమ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య, ఎన్.సుదర్శన్‌రెడ్డి, దండ శ్యాంసుందర్‌రెడ్డి, రాంబాబు, వి.శ్రీనివాసరావు, ఎంఎస్ఎన్ రావు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బదిలీలు సాధారణం : ఎంపీడీఓ

చివ్వెంల, ఆగస్టు 23 : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని అని ఎంపీడీఓ సంతోశ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు కోటిరెడ్డి, చలమయ్య, ఆదినారాయణ, జ్యోత్స్న, సంతోశ్, అశోక్, రజిని, గ్రీష్మ పాల్గొన్నారు.

క్విజ్‌లో తేజ విద్యార్థుల ప్రతిభ

కోదాడ రూరల్, ఆగస్టు 23 : వరంగల్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో పట్టణ పరిధి కోమరబండ శివారులో గల తేజ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. నవీన్‌కుమార్, సృజన్‌గుప్త ఫైనల్ పోటీలకు ఎంపికై తృతియ స్థానం సాధించారు.

నియోజకవర్గంలో నేడు మంత్రి ఉత్తమ్ పర్యటన

నేరేడుచర్ల/ మఠంపల్లి, ఆగస్టు 23 : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు హుజూర్‌నగర్ చేరుకొని విజయ, శ్వేత హాస్పిటళ్లతో పాటు అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమీని ప్రారంభించనున్నారు. అనంతరం మఠంపల్లి మండలం చౌటపల్లిలో వేణుగోపాలస్వామి ఆలయ రాజగోపుర నిర్మాణానికి శంకుస్థాపన, రఘునాథపాలెంలో సొసైటీ గోడౌన్‌ను ప్రారంభించనున్నారు. అక్కడి నుంచి చింతలపాలెం మండలం కిష్టాపురం చేరుకొని ఇటీవల మృతి చెందిన మౌలానా కుటుంబ సభ్యులను పరామర్శించనున్నట్లు మంత్రి కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది.

టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా వెంకటేశ్వర్‌రావు

మఠంపల్లి, ఆగస్టు 23 : మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది, ఖమ్మం బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కండె వెంకటేశ్వర్‌రావును టీపీసీసీ హ్యూమన్ రైట్స్ ఆర్‌టీఐ కన్వీనర్‌గా నియమిస్తూ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ గురువారం ఉత్వర్వులు జారీ చేశారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. వెంకటేశ్వర్‌రావును అభినందించారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నేరేడుచర్ల, ఆగస్టు 23 : జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం స్థానిక జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల హెచ్ఎం బట్టు మధు మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులు ఈనెల 27న సూర్యాపేటలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, రషీద్, జానయ్య, రాఘవరెడ్డి, శ్రీనివాస్, సైదా, కోటి తదితరులు ఉన్నారు.

ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి : అంజిరెడ్డి

బొడ్రాయిబజార్, ఆగస్టు 23 : తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు సామా అంజిరెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిమాండ్ల సాధనకు త్వరలో పాదయాత్ర చేపడుతున్నట్లు ప్రకటించారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి ఏడీఏగా రమాదేవి

బాధ్యతలు స్వీకరిస్తున్న రమాదేవి

తిరుమలగిరి (తుంగతుర్తి), ఆగస్టు 23 : తుంగతుర్తి మండల ఏడీఏగా డి.రమాదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె చేవెళ్ల మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన జగ్గునాయక్ కొల్లాపూర్‌కు బదిలీ అయ్యారు.

ఓబీసీ న్యాయవాదుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి : నరేందర్

కోదాడ రూరల్, ఆగస్టు 23 : హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్ సమీపంలో గల జేఎన్‌టీయూ ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియంలో ఈ నెల 25న నిర్వహించే ఓబీసీ న్యాయవాదుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం నేతలు సాయిని నరేందర్, మాధవకృష్ణ కోరారు. కోదాడ కోర్టు ఆవరణలో శుక్రవారం సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్. భిక్షమయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నర్సింహారావు, ఉయ్యాల నరయ్య, కోడూరు వెంకటేశ్వర్‌రావు, సుదర్శన్‌రావు, వెంకటేశ్వర్లు, రియాజ్, దావీద్, జి.వెంకటేశ్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 23 : నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాలపై శుక్రవారం ఎస్ఐ ఎం.ఐలయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రంలో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, పీసీ ఎల్లయ్య, సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి : ఏసీ లత

హుజూర్‌నగర్‌లోని మైనారిటీ వెల్ఫేర్ పాఠశాలలో భోజనం పరిశీలిస్తున్న టాస్క్ ఫోర్స్ బృందం

సూర్యాపేట, ఆగస్టు 23 : విద్యార్థులకు సన్న బియ్యంతో వండిన ఆహారం మాత్రమే అందించాలని సివిల్ సప్లయ్ టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ ద్రోణాచార్యులు, అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. సివిల్ సప్లయ్ కమిషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ టీమ్, అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, బియ్యం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైనా బియ్యం నాణ్యతలో లోపాలు ఉంటే జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్‌కు తెలియజేయాలన్నారు. అనంతరం పాఠశాలలో పాఠ్య పుస్తకాలను పరిశీలించి, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ ప్రసాద్, డీఎస్ఓ రాజేశ్వర్ పాల్గొన్నారు.

కోదాడ, హుజూర్ నగర్‌లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

హుజూర్‌నగర్/చిలుకూరు : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని గురుకుల పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లను స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్ ఓఎస్డీ ఎం.ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హుజూర్‌నగర్‌లోని మైనారిటీ, సోషల్ వెల్ఫేర్, గురుకుల పాఠశాల, చిలుకూరు బాలికల గురుకుల పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్, ఆకుపాములలోని బీసీ బాలుర పాఠశాలలు తనిఖీ చేసి భోజన నాణ్యతను పరిశీలించారు. లక్ష్మారెడ్డి, ఎస్ఐ జంగయ్య, కోదాడ డీటీసీఎస్ రామ్‌రెడ్డి ఉన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలని నిరసన

సూర్యాపేట : తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎస్ ఉద్యోగుల నిరసన

కోదాడ రూరల్ : నిరసనలో ఉపాధ్యాయులు

నేరేడుచర్ల, ఆగస్టు 23 : కంట్రిబ్యూషన్ పింఛన్ విధానాన్ని రద్దు చేసి ఓపీసీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. సైదులు, ప్రణతి, శ్రీనివాస్, వెంకన్న, నరసింహాచారి, నరేందర్, సునీత, అంజయ్య, ప్రసాద్, గణేష్, వెంకన్న, దుర్గయ్య, ఖాన్ తదితరులు ఉన్నారు.

సీపీఎస్ జీఓ ప్రతులు చింపి నిరసన

కోదాడ రూరల్ : స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులు సీపీఎస్ రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలు ధరించి జీఓ 28 ప్రతులను చింపి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పింఛన్ స్కీమ్ ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు, ఎం. జానకిరామ్, ఎండీ ముక్తార్, విజయ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిరసన

బొడ్రాయిబజార్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని కొనసాగిస్తూ అగ్రిమెంట్ చేసుకున్న ఆగస్టు 23ను టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఉద్యోగులు బ్లాక్‌డేగా నిర్వహించి శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్, గుయ్యని ప్రసాద్, గునగంటి నర్సింహ, మామిడి సురేందర్, శ్రీను, విజయ్, బాలునాయక్, శ్వేత ఉద్యోగులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలంలోని తాటిపాముల జడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీతో నిరసన తెలిపారు. పొడిచేటి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ప్రభాకర్, సీత, సంతోశ్, బాలకిషన్, స్వప్న పాల్గొన్నారు.ల్గొన్నారు.

చంద్రయాన్-3పై పవర్ ప్రజెంటేషన్

ఇస్రో శాస్త్రవేత్త వెంకటరమణను సన్మానిస్తున్న కేజీబీవీ సిబ్బంది

పెన్‌పహాడ్, ఆగస్టు 23 : జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కేజీబీవీలో